# నవభూమి

## జిల్లా అనుబంధం

09 అక్టోబర్,2024 బుధవారం | పేజీలు:4

www.epaper.navabhoomi.in


### ఎమ్.కోడూరు గ్రామంలో

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

**మాడుగుల అక్టోబర్ నవభూమి** మండల కేంద్రం మాడుగుల లో మంగళవారం సాగరం , ఎమ్.కోడూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వాసుదేవరావు ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వాసుదేవరావు ముందుగా రైతుల పొలాలను పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట పొట్ట దశకు చేరుకుందని , ఈ దశలో ఒక ఎకర పొలానికి 25 కేజీల యూరియా , 15 నుంచి 20 కేజీల పొటాసియం వేయాలని తెలిపారు. అలాగే రైతులు తప్పని సరిగా సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.



## కేజీబీవీ నాన్ టీచింగ్ ఉద్యోగాలకు దరఖాస్తు




**ఎమ్మిగనూరు,అక్టోబర్ 08నవభూమి):** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నాన్ చీటింగ్ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని నందవరం మండల విద్యాధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.నందవరం మండల కేంద్రమైన నందవరం కస్తూరిబా గాంధీ గురుకుల విద్యా నిలయము నందు అవుట్ సోర్సింగ్ విధానంలో 4 నాన్ టీచింగ్ ఉద్యోగాలకు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని మండల విద్యాధికారి సుదర్శన్ రెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపల్ ఆర్ శైలజ లు తెలిపారు. మంగళవారం పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నందవరం కస్తూర్బా పాఠశాలలో హెడ్ కుక్ , స్కావెంజర్ , స్వీపర్ మరియు డే అండ్ నైట్ వాచ్ మెన్ పోస్టులలో ఒక్కొక్కటి ఖాళీగా ఉన్నాయని, హెడ్ కుక్, స్కావెంజర్, స్వీపర్ పోస్టులకు ఎటువంటి విద్యార్హతలు లేకున్నప్పటికిని దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కానీ డే అండ్ నైట్ వాచ్ మెన్ కు మాత్రం కనీసం ఏడో తరగతి ఉత్తీర్ణత ఉండాలన్నారు. పైన తెలిపిన ఉద్యోగాలన్నిటికీ మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. 01-07-2024 నాటికి ఓసి మహిళలైతే 42 సంవత్సరాలు మించరాదని, ఎస్సీ ,ఎస్టీ, బీసీలకు 47 సంవత్సరములు లోపు ఉండాలన్నారు. అర్హులైన మహిళలు ఈనెల ఏడో తేదీ నుండి 15వ తేదీ లోపల సంబంధిత ప్రింటెడ్ దరఖాస్తును తీసుకొని, దరఖాస్తు తో పాటు విద్యా అర్హతల సర్టిఫికెట్స్ మరియు రేషన్ కార్డు ,ఆధార్ కార్డు, కులం, ఆదాయం ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను జతపరచి నందవరం మండల విద్యాధికారి కార్యాలయంలో ఈనెల 15 లోపల సమర్పించాలన్నారు. వివరాలకు మండల విద్యాధికారి కార్యాలయమును సంప్రదించాలన్నారు.

## సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం

**సింగరాయకొండ, –నవభూమి:** సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. అధికారం చేపట్టిన నాలుగు నెలల్లోనే జిల్లాలో అభివృద్ధి పనులకు రూ.140 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. కొండపి నియోజకవర్గంలో రోడ్లు, సైడు కాలువల నిర్మాణానికి రూ.17 కోట్లు కేటాయించామన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో మంత్రి స్వామి పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొత్తం 91 అర్జీలు వచ్చాయని తెలిపారు. వీటిలో అత్యధికం రెవెన్యూ సమస్యలు ఉన్నాయన్నారు. వీటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. దీపావళి నుంచి సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లను ఇస్తామని మంత్రి స్వామి చెప్పారు.

### ఉద్యోగం చేస్తూ కూర్చుంటే

# మన హక్కులు కోల్పోతాము

- ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టి. జోగారావు
- ఏలూరు జిల్లా అధ్యక్షులు గా సున్నం శ్రీరాములు దొర
- ద్యోగులు జాతి భవిష్యత్తు కోసం ఆలోచించాలి
- ఏలూరు జిల్లా నూతన కమిటీ ఏర్పాటు






**ఎటపాక నవభూమి న్యూస్ :–** ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం ఐటీడీఏ కన్నాపురం లోని ఏపీ ఆర్ స్కూలు వద్ద జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టీ. జోగారావు హాజరు అయ్యారు. ఈ సమావేశంలో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏలూరు జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఏలూరు జిల్లా అధ్యక్షులు గా సున్నం. శ్రీరాములు దొర, ప్రధాన కార్యదర్శి వెట్టి వేంకటేశ్వర రావు మరియు 19 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లడుతూ ఉద్యమాల ద్వారా మాత్రమే మన హక్కులను సాధించాలని, అప్పుడే ప్రభుత్వాలు చేస్తాయని, ఉద్యోగం చేస్తూ కూర్చుంటే మన హక్కులు కోల్పోతామని అన్నారు. అదే కాకుండా మన జాతి భవిష్యత్ కోసం కూడా మన ఉద్యోగులు ఆలోచించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. అలాగే జి. ఓ. నంబర్:68 వంద శాతం అమలు కొరకు ప్రతి ఒక్కరు పోరాడాలని పిలుపు ఇచ్చారు. త్వరలో అన్ని జిల్లాలో కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మెడికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సమస్యల కోసం జిల్లా కమిటీ వారు పని చెయ్యాలనీ కోరారు. రెగ్యులర్ ఉద్యోగుల పదోన్నతులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు క్రమబద్ధీకరణ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమాన పనికి సమాన వేతనం వచ్చేలా మన అసోసియేషన్ అడుగులు వేస్తుందని, త్వరలో ఈ అంశాలపై ఉద్యమానికి సిద్ధంగా ఉండలని ఉద్యోగులకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. సువర్ణ, జి. సీత, కే. అర్జున్, ఎం. రమేష్, రాష్ట్ర ముఖ్య సలహా దారులు ఎం. నెహ్రూ, పి. నాగేశ్వరావు, జిల్లా, మండల సభ్యులు పాల్గొన్నారు.



## కామసామి కృష్ణారెడ్డికి ఘనసత్కారం





**నెల్లూరు,అక్టోబర్ 8,(నవభూమి)::** భారత వైమానిక దళం దేశరక్షణలో కీలకపాత్ర పోషిస్తుందని నెహ్రూ యువకేంద్ర జిల్లా అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి పేర్కొన్నారు.పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నెల్లూరు టౌన్ హాలు దగ్గర వెన్నెల ఐస్ క్రీం హాలు నందు భారత వైమానిక దళ దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వైమానిక దళానికి చెందిన నెల్లూరు నివాసి కామసాని కృష్ణారెడ్డి గతంలో 1971లో ఇండో-పాక్ మధ్య జరిగిన యుద్ధంలో పాల్గొని 5 మెడల్స్ సాధించారని,ఆయన చేసిన సేవలను. కొనియాడుతూ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కరోనా ఆయుర్వేద వైద్యులు బొనిగి ఆనందయ్య,ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కె.శ్యాందన్,పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు,ఎస్.వి.ఆర్.స్కూలు కరెస్పాండెంట్ అందే శ్రీనివాసులు,గంటా వెంకట రవి కుమార్, మురళీమోహన్ శర్మ,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపికైన క్రీడాకారుడిని అభినందించిన

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వసంతరావు

**ఎటపాక నవభూమి న్యూస్ :-** హైదరాబాద్ లోని బాలానగర్లో జరిగిన రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో బంగారు పతకం సాధించిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మహంతి వెంకట కృష్ణాజి ( సుధా జ్యువెలర్స్ అధినేత ) నీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు టి.వసంతరావు (ప్రముఖ సీనియర్ న్యాయవాదులు) అభినందించారు.ఈ సందర్భంగా వసంతరావు మాట్లాడుతూ గోవాలో ఈనెల 14 నుంచి 18 వరకు జరిగే జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో మహంతి వెంకట కృష్ణాజీ పాల్గొని బంగారు పతకం సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.రానుపోను ఖర్చులకు 5000/- రూపాయలు పారితోషకం అందించారు.గతంలో కూడా ఈ క్రీడాకారుడు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో కూడా పలుమార్లు పాల్గొని రాణించడం జరిగింది అని ఈ సందర్భంగా గుర్తు చేసారు.ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ పాల్గొనడం జరిగింది. ఎంపికైన క్రీడాకారున్ని పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి తదితరులు అభినందించడం జరిగింది.



## ప్రభుత్వ అధికారులు

# చోద్యం చూస్తున్నారా?

- మట్టి అక్రమ రవాణా చేస్తున్న వారికి సహకరించే అధికారులు పై చర్యలు తీసుకోవాలి
- ఆంధ్రప్రదేశ్ ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను డిమాండ్
- ప్రభుత్వ భూమిలో గిరిజనయేతరులు మట్టిని తవ్వి అమ్ముకుంటూ వ్యాపారం చేస్తుంటే
- ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారా?
- మట్టిదోపిడి అరికట్టండి







**ఎటపాక నవభూమి న్యూస్ :-** ఎటపాక మండలంలోని మట్టి అక్రమ రవాణా జరుగుతున్న అధికారులు చర్యలు తీసుకోవడంలేదని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కుంజా శ్రీను మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎటపాక మరియు తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం సరిహద్దు ప్రాంతం అయిన పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల వెనుక ఉన్న ప్రభుత్వ భూమిలో గిరిజనయేతరులు వందల కొద్దిగా ట్రక్కులు మట్టిని రాత్రి పూట అక్రమంగా తోలుకుంటూ అమ్ముకుంటున్నారు. ఏజెన్సీ లోని ప్రభుత్వ భూమిలో నాన్ ట్రైబల్స్ మట్టిని తవ్వి అమ్ము కుంటూ వ్యాపారం చేస్తుంటే ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారా? అని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను అధికారులను ప్రశ్నించారు.మట్టి అక్రమ రవాణా చేస్తున్న వారికి సహకరించే అధికారులు పై చర్యలు తీసుకోవాలి.ఈ అక్రమ మట్టి తవ్వకము పై చింతూరు పిఓ మరియు కలెక్టర్ తక్షణమే స్పందించి, స్థానిక అధికారులను అలర్ట్ చేసి రాత్రి పూట జరుగుతున్న ఈ మట్టి దంద పై చర్యలు తీసుకునే విదంగా చూడాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ భూమి ని ఇలా ఇష్టానుసారం గా తవ్వకుంటూ పోతే ఆ భూములు దేనికీ పనికి రావని, తక్షణమే మట్టి తవ్వకం ఆపి, భూమిలేని నిరుపేద ఆదివాసీలకు ఆ భూములు పంచాలని ప్రభుత్వాన్ని కోరారు.



# డ్వామాలో ఫర్నిచర్ రగడ

**ఒంగోలు -నవభూమి:** జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా)లో ఇష్టారాజ్యమైంది. నిబంధనలకు విరుద్ధంగా వాటర్‌షెడ్ నిధులు డ్రా చేసి కలెక్టర్ కోసమని చెబుతూ కొనుగోలు చేసిన ఫర్నిచర్‌పై ప్రస్తుతం రగడ నెలకొంది. వివరాల్లోకెళితే.. ఎన్నికలకు ముందు జిల్లాకు ప్రాజెక్టు డైరెక్టర్‌గా వచ్చిన అర్జున్‌రావు చేసిన అడ్డగోలు వ్యవహారం ఇప్పుడు సిబ్బంది మెడకు చుట్టుకుంది. కలెక్టర్ పేరుతో సుమారు రూ.6 లక్షల వాటర్‌షెడ్ నిధులతో అప్పటి పీడీ ఇంటికి టీవీ, ఫ్రిజ్, రెండు ఏసీలు, నాలుగు సోఫా సెట్‌లు, వాషింగ్ మెషిన్, ఇతర ఖరీదైన వస్తువులు కొనుగోలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ సామగ్రి ప్రస్తుతం పూర్తిస్థాయిలో ఎక్కడ ఉందో కూడా తెలియని పరిస్థితి. అయితే ఖర్చుచేసిన నిధులకు సంబంధించి కూడా నిబంధనల ప్రకారం వ్యవహరించలేదని తెలుస్తోంది. సాధారణంగా ఇలాంటి కొనుగోళ్లకు బిల్లులు చెల్లించాలంటే విధిగా రెండు, మూడు సంస్థల నుంచి కొటేషన్లు తీసుకోవాలి. అందులో తక్కువకు ఇచ్చేవారి నుంచి సామగ్రి తీసుకుంటారు. అయితే సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించినట్లు సమాచారం. అంతేకాక రూ.6లక్షల వరకూ ఇందుకోసం వెచ్చించినట్లు తెలుస్తోంది. అంత మొత్తం చెల్లించాలంటే కలెక్టర్ అనుమతి పొందాలి. అలా చేయకపోవడంతో ప్రస్తుతం అది సమస్యగా మారింది. ఫర్నిచర్ కొనుగోలు చేయించిన అర్జున్‌రావు బదిలీ కావడంతో ఇప్పుడు వాటి బిల్లుల కోసం డ్వామా సిబ్బంది మల్లగుల్లాలు పడుతున్నారు. దీంతో ఈ వ్యవహారం బయటకు పొక్కింది. వీటి కొనుగోలులో ఓ కంప్యూటర్ ఆపరేటర్, వాటర్‌షెడ్ విభాగంలోని మరో ఉద్యోగి ప్రధానంగా ఉన్నట్లు తెలుస్తోంది. విషయం బహిర్గతమవడంతో ప్రస్తు తం అందులో ఒకరు సెలవుపై వెళ్లేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఈ మొత్తం వ్యవహారం ప్రస్తుత పీడీ జోసఫ్ కుమార్ దృష్టికి వెళ్లడంతో ఆయన సీరి యస్ అయినట్లు తెలిసింది. కలెక్టర్ నుంచి ముంద స్తు అనుమతి లేకుండా ఎలా కొనుగోలు చేశారని సిబ్బందిని ప్రశ్నించారు. పూర్తి వివరాలు తెలియజే యాలని, తాను ఈ వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళతానని హెచ్చరించడంతో ఆయా ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది.




## ఆరు నెలలు నుండి తాగునీరు ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకోవాలి.సిపిఎం



**మాడుగుల అక్టోబర్ నవభూమి** మాడుగుల నియోజక వర్గం లోని చీడికాడ మండలం కోనాం పంచాయతీలో కొండ్ల కొత్తూరు గ్రామంలో ఆరు నెలల నుండి కనీసం తాగడానికి త్రాగునీరు కూడా ఇవ్వడం లేదని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శంకరరావు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు మాట్లాడుతూ ఈ గ్రామంలో ఆరు నెలలు నుండి తాగునీరు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అనేకమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని అన్నారు.సంవత్సరం క్రిందట వరకు చిన్న కోణం గ్రామం వాటర్ ట్యాంక్ నుండి కొళాయి ఇచ్చేవారు కొత్త ట్యాంకు శాంక్షన్ పేరుతో ఈ గ్రామానికి పూర్తిగా తాగునీరు లేకుండా ఆరు నెలల నుండి కనీసం సౌకర్యాలు కూడా అధికారులు ఇవ్వలేదన్నారు. ఉన్న చేతి బోర్ కూడా కొత్త ట్యాంక్ నిర్మాణం కోసం మోటార్ బిగించేశారు. ఆ బోర్ నుండి కూడా తాగునీరు ఇవ్వలేదు గ్రామస్తులు కిలోమీటర్ పైగా గెడ్డలో నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. గ్రామపంచాయతీ గ్రామసభల్లో అనేకమార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అటువంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో కే కన్నబాబు కే సాయికుమార్ వి రాము యు సన్నిబాబు ఎం రాజు కన్నతల్లి పైడమ్మ సన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహా లక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన వాసవి మాత

**మాడుగుల అక్టోబర్ నవభూమి** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో శరన్నవరాత్రి ఉత్సవములు ఘనంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగానే మాడుగుల లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లోని శరన్నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా ఆరవ రోజు అమ్మవారు లక్ష్మి దేవి అవతారం లో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి గర్భ గుడిని లక్ష రూపాయలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో వాసవి వనితలు పారాయణం ఏర్పాటు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



### పర్యటన శాఖ మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి పోలవరం

# నిర్వాసితుల సమస్యలు

- జనసేన మండల అధ్యక్షులు మారాసు గంగాధర్

**ఎటపాక నవభూమి న్యూస్ :-** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు నిడదవోలు ఎమ్మెల్యే కందుల దుర్గేష్ దృష్టికి పోలవరం నిర్వాసితుల సమస్యలను ఎటపాక జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ తీసుకొని వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఎటపాక జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ ఆధ్వర్యంలో సంఘ సేవకురాలు వీర వెంకట సత్యనారాయణమ్మ నీ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అలాగే మండల అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ ముంపు మండలాల్లో ఉన్నటువంటి పోలవరం నిర్వాసితుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మండలంలోని కొన్ని గ్రామాలు కృష్ణవరం, చలం పాలెం, ఎర్రగట్టు, గన్నవరం గ్రామాలు 45 అడుగుల గోదావరి వస్తేనే మునిగిపోయే గ్రామాలు అలాంటి గ్రామాలు ముంపు జాబితాలో లేకపోవడం బాధాకరమని వారికి తెలియజేశారు. ఏటపాక మండలంలో హాస్పిటల్ వసతి కూడా లేదని, ఎవరైనా చనిపోయినట్లయితే పోస్టుమార్టం నిమిత్తం కూడా తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం తీసుకొని వెళ్లవలసిన పరిస్థితి వస్తుందని వారి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా మండలంలో ఉన్నటువంటి ఎన్నో రకాల సమస్యలను వారితో చర్చించడం జరిగింది. ఎటపాక మండలంలోని ఐదు పంచాయతీలు తెలంగాణలో కలపాలనే డిమాండ్ గురించి కూడా చర్చించడం జరిగింది. దానికి వారు స్పందిస్తూ మన 5 పంచాయతీలను తెలంగాణ లోకి కలపడం జరగదని మీరు భయపడవద్దని భరోసా ఇచ్చారు. ముంపు మండలాలైన చింతూరు, కూనవరం, విఆర్ పురం, ఎటపాక మండలాల్లో వారం రోజుల్లో పర్యటించి, సమస్యల పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు ఆనంద్, యూత్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకట్, ఉపాధ్యక్షు





మొల సతీష్, రంపచోడవరం మండలం అధ్యక్షులు అపోలో శ్రీనివాస్, రంపచోడవరం నియోజకవర్గ సమన్వయకర్త కుర్ల రాజశేఖర్ రెడ్డి, కుంజం సిద్ధు, దుర్గాప్రసాద్, సత్య , కూనవరం మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర, విఆర్ పురం మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, చింతూరు జనసేన పార్టీ సీనియర్ నాయకుల పయ్యావుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు తీగల రవి, దేవీపట్నం మండల అధ్యక్షులు చారపు రాయుడు, సాయి రాజు, అడ్డతీగల జయరాం, అధిక సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# కూటమి టార్గెట్ స్వర్ణాంధ్ర -2047..

## మంత్రి గొట్టిపాటి రవికుమార్

**బాపట్ల, అక్టోబర్ 8 ( నవభూమి )** బాపట్ల జిల్లా బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన "విజన్ స్వర్ణాంధ్రఏ2047" సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 దార్శనిక పత్రం రూపకల్పనలో భాగంగా వచ్చేఐదేళ్లకు జిల్లా స్థాయి దార్శనిక పత్రంరూపకల్పన కొరకు సమావేశం ఏర్పాటు చేసి ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన మేధావుల అభిప్రాయ సేకరణ, సలహాలు సూచనలతో జిల్లా అభివృద్ధిని వేగవంతం చేసి అభివృద్ధి చెందిన జిల్లాగా నెలకొల్పేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు,చంద్రబాబ నాయకత్వంలో నవ్యాంధ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ సందర్భంగా అద్దంకి నియోజకవర్గం నుండి వచ్చిన పలు గ్రామాల ప్రజల వినతులను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. బెంగళూరు గ్రీన్ ఫీల్డ్ హైవే పరిధిలో భూములు కోల్పోయిన కొటికలపూడి,జాగర్లమూడి వారి పాలెం గ్రామాల రైతులకు నష్టపరిహారం అందించడంలో జాప్యం జరిగిందని యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారం అందేలా చూడాలని సూచించారు. అదేవిధంగా నామ్ రోడ్డు పరిధిలోని చక్రాయపాలెం,గోపాలపురం,ఏల్చూరు గ్రామాలలో నామ్ రోడ్డు నిర్మాణం కోసం భూమి కోల్పోయిన రైతులకు మద్దతు ధర అందేలా నామ్ హైవే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చొరవ చూపాలన్నారు. కొరిశపాడు మండలం తిమ్మన పాలెం గ్రామ పరిధిలోని జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన ఎస్సీ కాలనీవాసుల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 16వ నెంబర్ జాతీయ రహదారి పరిధిలోని జాగర్లమూడి వారి పాలెం, భగవాన్ రాజుపాలెం, గ్రామాలలో ఇరువైపులా మరుగు కాలువల నిర్మాణాలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో డిఏపీ సహా ఇతర ఎరువుల నిల్వలు సరిపడా అందుబాటులో ఉన్నా, కొంతమంది డీలర్లు కృత్రిమ కొరత సృష్టించడం ద్వారా రైతులపై మోయలేని భారం పడుతుందని,అధికారులు నకిలీ విత్తనాలు ,ఎరువుల పట్ల విస్తృత తనిఖీలు చేపట్టాలన్నారు. సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం గ్రామంలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా రాయితీపై పరికరాలు అందించాలన్నారు.









# చింతల మెరకలో అమ్మవారు దర్శించుకున్న మంత్రి సుభాష్





**కాట్రేనికోన (నవభూమి)** కాట్రేనికోన మండలం చింతలమెరకలో శ్రీ విజయదుర్గ అమ్మవారు ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర కార్మికశాఖ మాత్యులు శ్రీ వాసంశెట్టి సుభాష్ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు నరసాపురం నియోజకవర్గ పరిశీలకులు గుత్తుల సాయి గారు.. ఈ కార్యక్రమంలో కాట్రేనికోన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వెంట్రు సుధీర్, జిల్లా బి. సి సెల్ అధికార ప్రతినిధి విత్తనాల వెంకటరమణ, కముజు లక్ష్మీరమణారావు, వాసంశెట్టి సుబ్రహ్మణ్యం, సంసాని గంగాధర్, కముజు సర్వేశ్వరరావు మరియు స్థానిక చింతలమెరక గ్రామస్థులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సత్యవరం గ్రామంలో కేంద్ర బృందం పర్యటన





**మాడుగుల అక్టోబర్ నవభూమి** మాడుగుల మండలం లోని సత్యవరం గ్రామం లో కేంద్ర గ్రామీణ అభివృద్ధి పంచాయితీరాజ్ శాఖ పరిధి లో ఇద్దరు సభ్యులు గల నేషనల్ లెవెల్ మానిటరింగ్ బృందం సోమవారం పర్యటించారు.ఈ బృందం గ్రామం లోని కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాల గురించి పరిశీలన చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రభుత్వ పథకాల పనితీరు, పథకాల పై ప్రజాభిప్రాయం అడిగి తెలుసుకుని, క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు.ఈ బృందం లో అనిల్ గైక్వాడ్ , అనిల్ నింబుర్కర్లు సభ్యులు గా ఉన్నారు.

# మాడుగుల బస్‌స్టేషన్‌ను పునః ప్రారంభించాలని అనకాపల్లి డిపో మేనేజర్‌కి వినతి

## వినతి పత్రం అందజేసిన జనసేన నాయకులు

## వినతి పత్రం అందజేసిన జనసేన విశాఖ జిల్లా సంయుక్త కార్యదర్శి రొబ్బా మహేష్







**మాడుగుల అక్టోబర్ నవభూమి** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో బస్ స్టేషన్ తిరిగి పునః ప్రారంభించాలని కోరుతూ మంగళవారం జనసేన విశాఖ జిల్లా సంయుక్త కార్యదర్శి రొబ్బా మహేష్ ఆధ్వర్యం అనకాపల్లి డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు. మాడుగుల గ్రామం లో బస్ స్టేషన్ నిర్మించి సుమారు 25 సంవత్సరాలు పైబడింది. కాలక్రమేణా బస్ స్టేషన్ నిర్మించిన కొన్ని సంవత్సరాలకు మూసివేయడం జరిగింది. కావున మాడుగుల ప్రజలు యువతి యువకులు మాడుగుల బస్ స్టేషన్ పునః ప్రారంభం చేయాలని కోరుతున్నట్లు వినతి పత్రం లో తెలపడం జరిగింది.కావున మాడుగుల యువతి యువకులు మరియు జనసేన పార్టీ తరపున అనకాపల్లి బస్ డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో మాడుగుల టౌన్ అధ్యక్షులు కోళ్ళ చిన్నా , టౌన్ సెక్రటరీ గల్లా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బకాయి జీతాలు వెంటనే చెల్లించండి: ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొన లక్ష్మణ

**మాడుగుల అక్టోబర్ నవభూమి** మండల కేంద్రం మాడుగుల లో మండల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కాంటాక్ట్ పద్ధతి లో పని చేస్తున్న ఉద్యోగులు బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు కట్టుకొని మంగళవారం ఏ.ఐ.టీ.యు.సి జిల్లా ప్రధాన కార్యదర్శి కొన లక్ష్మణ ఆధ్వర్యం లో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా కొన లక్ష్మణ మాట్లాడుతూ మూడు నెలలు గా జీతాలు అందక పోతే కార్మికులు ఏమి తీని బ్రతుకుతారని అని ప్రశ్నించారు.కాబట్టి తక్షణమే ప్రభుత్వం స్పందించి జీతాలు తో పాటు పీఎఫ్ , ఈఎస్ఐ సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఆసుపత్రి లో కాంటాక్ట్ పద్ధతి లో పని చేస్తున్న శానిటేషన్ , సెక్యూరిటీ , ఇతర కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# మందు తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు: సీఐ మల్లికార్జున రావు



**మేదరమెట్ల, అక్టోబర్ 8 (నవభూమి)** మేదరమెట్ల గ్రామంలో మంగళవారం రాత్రి రూరల్ సర్కిల్ సీఐ మల్లికార్జునరావు, ఎస్సై మహమ్మద్ రఫీ లు వాహనాలు తనిఖీ చేపట్టారు. ద్విచక్ర వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. సెల్ ఫోను మాట్లాడుతూ వాహనాలు నడిపే వారికి సీఐ మల్లికార్జునరావు కౌన్సిలింగ్ ఇచ్చారు. మందు తాగి వాహనాలు నడిపితే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలియజేశారు. అనంతరం పలువురు దుకాణదారులకు ఎస్ఐ మహమ్మద్ రఫీ పలు సూచనలు చేశారు. దుకాణాల ముందు ద్విచక్ర వాహనాలు ఎక్కువగా ఉండటం వలన ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందని, పోలీస్ వారికి సహకరించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాడుగుల యువతీ యువకులు పట్టణ ప్రజలు తరపున వినతి పత్రం అందజేత

**మాడుగుల అక్టోబర్ నవభూమి** మాడుగుల బస్ స్టేషన్ పునః ప్రారంభం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కు వినతి పత్రం అందజేసిన జనసేన సైనికులు మాడుగుల పంచాయతీకి సంబందించిన బస్ స్టేషన్ నిర్మించి సుమారు 25 సంవత్సరాలు అయింది.బస్ స్టేషన్ ముసివేసి సుమారు 15 సంవత్సరాలు అవుతుంది. కావున బస్ స్టేషన్ తిరిగి ప్రారంభించాలి కోరుతూ అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ కి మాడుగుల జనసేన పార్టీ తరుపున గ్రామ ప్రజలు తరుపున యువత తరుపున కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.బస్ స్టేషన్ తిరిగి ప్రారంభం అయితే మాడుగుల పంచాయతీ నీ బతికించిన వారు అవుతారని , మాడుగుల పంచాయతీకి రెవిన్యూ పెరుగుతుంది. పంచాయతీకి ఆదాయం వస్తుంది మరియు కొంతమేరకైనా నిరుద్యోగ యువతకు ఉపాధి కలుగుతుంది అని వివరించడం జరిగింది. గత 25 సంవత్సరాలు నుండి ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప మాడుగుల అభివృద్ధి అనేది జరగడం లేదు.ప్రతి సారి ఎన్నికల్లో ఏదో చేస్తారు అని నాయకులు చెప్పే మాటలు ప్రజలు గుడ్డిగా నమ్మి , ఓట్లు వేసి ఎదురు చూడడం తప్ప ఎటువంటి అభివృద్ధి గాని ఎటువంటి ఆదరణ గాని లేదు అనీ వివరణ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా సంయుక్త కార్యదర్శి రోబ్బా మహేష్ , మాడుగుల పట్టణ అధ్యక్షులు కోళ్ల చిన్నా పట్టణ సెక్రటరీ గల్లా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

